ఆర్‌బిఐ/2007-2008/125

డిడిబిఎ.సిడిడి.హెచ్-2281/15.02.001/2007-08

ఆగస్టు 30, 2007

ఛైర్మన్ మరియు మేనేజింగ్ డెరెక్టర్/మేనేజింగ్ డైరెక్టర్

ప్రభుత్వ ఖాతాల విభాగం, ప్రధాన కార్యాలయం

భారతీయ స్టేట్ బ్యాంకు మరియు దాని అనుబంధ బ్యాంకులు/అలహాబాద్ బ్యాంక్/బ్యాంక్ ఆఫ్ బరోడా/బ్యాంక్ ఆఫ్ ఇండియా/బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర/కెనరా బ్యాంక్/సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/కార్పొరేషన్ బ్యాంక్/దేనా బ్యాంక్/ఇండియన్ బ్యాంకు/ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ /పంజాబ్ నేషనల్ బ్యాంక్/సిండికేట్ బ్యాంక్ /యుకోబ్యాంక్ /యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/విజయా బ్యాంక్/ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

ఆర్యా,

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, 1968 - కనిపించకుండా పోయిన చందాదారుల క్లెయిముల పరిష్కారం**

కనిపించకుండా పోయిన వ్యక్తుల పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నిల్వల చెల్లింపుల పరిష్కారం కోసం మార్గదర్శకాలను కోరుతూ, భారత ప్రభుత్వానికి అనేక అభ్యర్థనలు అందుతున్నాయి.

2. కనిపించకుండా పోయిన వ్యక్తుల ఖాతాలలోని నిల్వలను భారత సాక్ష్యాధారాల చట్టం (ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్) 1872 లోని సెక్షను 107/108 లోని నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని భారత ప్రభుత్వం ఆగస్టు 06, 2007 తేదీ నాటి కార్యాలయ నివేదనా పత్రం (ఆఫీస్ మోమోరాండం) సంఖ్య:7/7/2005-ఎన్ఎస్.II లో సూచించింది. తత్సంబంధమైన విధి విధానాలను పొందుపరచిన ఆగస్టు 06, 2007 తేదీ నాటి కార్యాలయ నివేదన పత్రం ప్రతి,

సంబంధిత సంస్థల సమాచారం మరియు మార్గదర్శకత్వం నిమిత్తం జతచేయడమైంది.

3. ఈ సర్క్యులర్ లోని విషయాలను పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను నిర్వహించే మీ శాఖలన్నింటికీ సమాచార ఆచరణల నిమిత్తం తెలియచేయమని కోరడమైనది.

4. ఈ సర్క్యులర్ తమకు అందినట్లుగా తెలియచేయగలరు.

మీ విశ్వాసపాత్రుడు

(ఇంతియాజ్ అహ్మాద్)

అసిస్టెంట్ జనరల్ మేనేజర్

సంఖ్య : 7/7/2005-ఎన్ఎస్.II

ఆర్థిక మంత్రిత్వశాఖ

ఆర్థిక వ్యవహారాల విభాగం

(బడ్జెట్ డివిజన్)

న్యూఢిల్లీ, ఆగస్టు 06, 2007

కార్యాలయ నివేదన

**కనిపించకుండాపోయిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చందాదారుల క్లెయిముల పరిష్కారము**

ప్రస్తుతం అమలులో ఉన్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం/పథకంలోకనిపించకుండా పోయిన వ్యక్తుల తాలూకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాల పరిష్కారంలో తగిన నియమనిబంధనలు ఏమీ లేనందున, ఇటువంటి సందర్భాలకు సంబందించి మార్గదర్శకాలను కోరుతూ ఆర్థిక మంత్రిత్వశాఖకు పలు అభ్యర్థనలు అందుతున్నాయని, తెలుపమని భారత ప్రభుత్వపు ఉపకార్యదర్శిని ఆదేశించడమైనది.

2. న్యాయ వ్యవహారాల మంత్రిత్వశాఖ (న్యాయ వ్యవహారాల విభాగం) ను సంప్రదించిన పిదప, ఈ అంశాన్ని అధ్యయనం చేయడం జరిగింది. ప్రస్తుత పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్/పథకంలో ఈ సందర్భానికి తగిన న్యాయపరమైన నిబంధనలు లేని నేపథ్యంలో, ఇటువంటి క్లెయిముల పరిష్కారంలో ఉత్పన్నమయ్యే వివాదాలను భారత సాక్ష్యాధారాల చట్టం, 1872 సెక్షను 107/108లోని నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించడమైనది.

3. భారత సాక్ష్యాధారాల చట్టం, సెక్షన్ 107, ఒక వ్యక్తి జీవించి ఉన్నాడనటానికి ప్రాతిపదికను గురించి చర్చించగా, సెక్షన్ 108, ఓ వ్యక్తి మరణించినట్లుగా ప్రకటించడానికి గల ప్రాతిపదికను వివరిస్తుంది. సెక్షన్ 108, ఈ క్రింది విధంగా పేర్కొంటోంది:

"ఒక వ్యక్తి జీవించి ఉన్నాడా లేక మరణించాడా అన్న అంశాన్ని నిర్ధారించాలంటే, ఆ వ్యక్తి తాలూకూ అతని ఉనికిని గురించి, సాధారణ పరిస్థితులలో విని ఉండే సహజసంబంధీకులు, ఏడు సంవత్సరాలపాటు విని ఉండని పక్షంలో అతడు మరణించినట్లుగా భావించవచ్చును. అయితే, ఆ వ్యక్తి జీవించి ఉన్నట్లు ఎవరైనా ప్రకటిస్తే ఋజువు చేసే బాధ్యత అలా ప్రకటించిన వ్యక్తిదే."

4. ఓ వ్యక్తి మరణించాడని చెప్పడానికి గాను అతడు కనిపించడం లేదని కనుగొన్న తేదీ నుండి ఏడు సంవత్సరాల కాలం గతించి ఉండాలని సెక్షన్ 108 తెలుపుతోంది. కనుక సదరు వ్యక్తి తాలూకూ నామినీ ఆ వ్యక్తి చనిపోయాడని చెప్పడానికి గల ప్రాతిపదికను సంబంధిత న్యాయస్థానంలో సెక్షన్ 107/108 క్రింద సమర్పించవలసి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం కనుక ఆ వ్యక్తి మరణించినట్లు భావిస్తే, సదరు ఖాతాదారుని యొక్క నామినీ, ఆ ఖాతాలో ఉన్న మొత్తాన్ని పొందడానికి అర్హులు కాగలరు.

5. తపాలా శాఖ, భారతీయ రిజర్వు బ్యాంకులు ఈ అంశంపై తగిన మార్గదర్శకాలు పైన తెల్పిన విధంగా జారీ చేయగలవు.

(ఎం.ఏ.ఖాన్)

అండర్ సెక్రెటరి, భారత ప్రభుత్వం

1. తపాలా శాఖ [డి.డి.జి (ఎఫ్ఎస్)], ఎఫ్ఎస్ డివిజన్, డాక్ భవన్, సంసద్ మార్గ్, న్యూఢిల్లీ.
2. భారతీయ రిజర్వు బ్యాంకు, [ఇంతియాజ్ అహ్మద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్)], ప్రభుత్వ మరియు బ్యాంకు ఖాతల విభాగం, కేంద్ర కార్యాలయము, ముంబై సెంట్రల్ రైల్వే స్టేషన్ ఎదురుగా, బైకుల్లా, ముంబై-400 008.